విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరేందుకు

నిర్దిష్టమైన లక్ష్యాలు ఏర్పరచుకోవాలి

- విద్యార్థులకు అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి కుమారి రజని

విశాలాంధ్ర - తిరుపతి : విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరేందుకు విద్యార్థి దశలోనే నిర్దిష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, విజయం సాధించేదాకా విరామం ఇవ్వరాదని అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి కుమారి రజని పిలుపునిచ్చారు. ఎస్వీ ఆర్ట్స్ కళాశాల, శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులతో శుక్రవారం " ఇంటరాక్షన్ విత్ రజని " కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమారి రజని మాట్లాడుతూ, తాను తిరుపతిలోనే చదివి నిరంతర శ్రమతో అనేక పరాజయాల నడుమ అంతర్జాతీయ క్రీడాకారిణిగా విజయం సాధిం చానని చెప్పారు. శ్రీ వేంకటేశ్వర స్వామి దయతో తాను ఈ స్థాయికి చేరుకోగలిగానన్నారు. జీవితంలో సమస్యలు ఎన్ని వచ్చినా వెనుకంజవేయకుండా లక్ష్యసాధన దిశగా దూసుకు పోవాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలు మానసికంగా అత్యంత ధైర్యంగా ఉండి సమస్యలను ఎదిరించాలని చెప్పారు. తన జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగిన విధానాన్ని హాకీలోని మెలకువలను, క్రీడల వల్ల లభించే కీర్తి ప్రతిష్టలను, ఉన్నత ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు.డిఈవో డాక్టర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిరంతరం గుర్తు పెట్టుకోవాలని చెప్పారు . జీవితంలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా నిరాశ చెందకూ డదన్నారు . అకుంఠిత దీక్ష, శ్రమతో ఎంతటి కష్టాన్నైనా ఎదుర్కోవచ్చన్నారు. విద్యార్థులకు టీటీడీ అందించే సౌకర్యాలను ఉపయోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణమ్మ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ మస్తాక్ అహ్మద్, అధ్యాపకులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ భీమన్న, కిరణ్ కుమార్, రామకృష్ణారెడ్డి, విజయ పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్, ఎస్పీలను మర కలిసిన నెల్లూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్

విశాలాంధ్ర - వెంకటగిరి : నెల్లూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ శ్రీమతి. దొంతు శారద.. నేడు శుక్రవారం నాడు ఉదయం. తిరుపతి జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి, పి.పరమేశ్వర్ రెడ్డి వారి కార్యాలయాలలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. అనంతరం "నెల్లూరు జిల్లా గ్రంధాలయ సంస్థ" పరిధిలో.తిరుపతి జిల్లా క్రింద ఉన్న 14 గ్రంథాలయాల అభివృద్ధి తదితర విషయాలపై ఆమె కలెక్టర్, ఎస్పీతో చర్చించారు.

మాస్టర్‌ప్లాన్ రోడ్లను పరిశీలించిన డిప్యూటీ మేయర్, కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎస్వీ యూనివర్శిటీ రోడ్డు నుండి జూ పార్క్ రోడ్డును కలుపుతూ నిర్మించబోవు మూడు మాస్టర్ ప్లాన్ రోడ్లు వెళ్లె పరిసరాలను గురువారం సాయంత్రం తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి నగరంలో ప్రతిపాదించబడిన మాస్టర్ ప్లాన్ రోడ్లను ప్రజల అవసరాలు దృష్ట్యా తీసుకురావడం జరుగు తున్నదని, అందులో భాగంగానే గతంలోనే ప్రతిపాదించిన తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద నుండి, అదేవిధంగా మూడవ గేటు వద్ద నుండి, ఫ్లై ఓవర్ మొదలయ్యే అగ్రికల్చర్ కళాశాల ప్రక్క నుండు ప్రకాష్ నగర్ వైపు వెళ్లే విధంగా జూ పార్క్ రోడ్డును కలుపుతూ 3 ప్రతిపాదిత మాస్టర్ ప్లాన్ రోడ్లను తీసుకురావాలని తిరుపతి నగరపాలక సంస్థ కౌన్సిల్ ఆమోదించడం జరిగిందన్నారు. ముఖ్యంగా తిరుపతిలో మెడికల్ సర్వీసెస్ కేంద్రంగా ఉన్నటువంటి స్విమ్స్, బర్డ్, రుయా, మెడికల్ కాలేజ్ ఆసుపత్రు లకు పడమర వైపు నుండి ఒక 80 అడుగుల రోడ్డు జూపార్కు రోడ్డును కలిపే విధంగా తీసుకురావడంతో ఆసుపత్రులకు వచ్చే రోగులు కూడా ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. అదేవిధంగా వీఐపీలు టౌన్ క్లబ్ సర్కిల్ పైనగా రుయా హాస్పిటల్ మీదుగా తిరుమలకు వెళ్లే సందర్భాల్లో ఎదురయ్యే ట్రాఫిక్కు కష్టాల నుండి బయటపడేందుకు ఎస్వీయూ మొదటి గేటు వైపుగా జూపార్క్ మీదుగా తిరుమల కి వెళ్లడం వలన ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. టిటిడి ఎస్వీ యూనివర్సిటీ అధికారులు యొక్క అనుమతులను పూర్తిస్థాయిలో తీసుకొని పనులు ప్రారంభించడం జరుగుతుందని కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, అదనపు కమిషనర్ సునీత, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మున్సిపల్ ఇంజనీర్ వెంకటరామిరెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

ఉధృత అతిసార నియంత్రణ కార్యక్రమం

విశాలాంధ్ర-వరదయ్యపాళెం: మోండలేజ్-సేవ్ ది చిల్డ్రన్ మరియు వరదయ్య పాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు స్థానిక గోపాలరావు కాలనీ హరిజన వాడలో ఉధృత అతిసార నియంత్రణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మోండలేజ్-సేవ్ ది చిల్డ్రన్ సూపర్వైజర్ కిరణ్ కుమారి, వరదయ్య పాళెం హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ సి.హెచ్.ఓ స్వప్న మరియు ఏ. యెన్ యెమ్ శాంతి మాట్లాడుతూ ప్రజలకు, 5 సంవత్సరాలు లోపు పిల్లలున్న తల్లులకు అతిసారం గురించి వివరించడం జరిగింది. ఈ వ్యాధి బారిన పడితే విరోచనాలు, వాంతులు, నీరసంగా ఉంటుందని, తద్వారా శారీరంలో నీరు మోతదు తగ్గి ప్రజలు ఇబ్బంది పడుతారని తెలిపారు. ఓ.ఆర్.యెస్ ద్రావణం మరియు తయారీ గురించి వివరించారు. డైయేరియా కొన్ని సందర్భుల్లో ప్రాణంతకం అయ్యే ప్రమాదం కూడా ఉందని దీని పట్ల అప్రమత్తం గా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరదయ్య పాళెం హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ సిబ్బంది స్వప్న, శాంతి మరియు ఆశ కార్యకర్తలు దేవి ఇతర సిబ్బంది,మోండలేజ్-సేవ్ ది చిల్డ్రన్ డి. ఇ ఓ తులసి, ఐదు సంవత్సరాలు లోపు పిల్లల తల్లులు, పిల్లలు, వాలంటీర్స్ చుట్టు పక్కల ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

నగరపాలక పరిధిలో గృహనిర్మాణాలు వేగవంతం కావలి :కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : నగరపాలక పరిధిలో గృహనిర్మాణాలు వేగవంతం కావలని తప్పనిసరి ప్రత్యేకంగా నోడల్ అధికారి నియామకంతో లక్ష్యాలు నిర్దేశించుకుని పురోగతి ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో నగరపాలక పరిధిలో నిర్మాణాలు జరుగుతున్న గృహాల పురోగతిపై నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తో కల్సి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గృహనిర్మాణాలకు నీరు , మెటీరియల్ , అప్రోచ్ రోడ్లు సౌకర్యం వుందని లేబర్ కూడా అందుబాటులో వున్నారని ప్రణాళికా బద్ధంగా లక్ష్యాలు నిర్దేశించి ప్రతి రోజు కనీసం స్టేజ్ కన్వర్షన్ పై మూడు సార్లుగా సమీక్షించాలని సూచించారు. మరో మూడు నెలల్లో వర్షాలు వస్తే మరల పనులు ఆగుతాయని నోడల్ అధికారి నియామకంతో గృహనిర్మాణాలు వేగావంతం చేయాలని అన్నారు. ఇంకా దాదావు 11 వేలమందికి ఐ ఐ సి బ్యాంక్ ఖాతాలకు లోన్ ఋణం మంజూరు చేయాల్సి వుందని అన్నారు. పేదలకు అందించే గృహాలు ప్రత్యేక ప్రాధాన్యత నిచ్చి పురోగతి తీసుకురావాలని అన్నారు. నగరపాలక సంస్థలో మంజూరుచేసి కేటగిరి 3 తో కాంట్రాక్టర్ ద్వార నిర్మాణాలు జరుగుతున్నచిందే పల్లి , జి.పాలెం , కల్లూరు , ఎం.కొత్తపల్లి , సూరప్పకశం , పిసి అగ్రహారం లే ఔట్లలో వసతులు పై సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో హౌసింగ్ పి డి వెంకటేశ్వర్లు, మునిసిపల్ ఇంజనీర్ చంద్ర శేఖర్ , డి ఇ లు విజయకుమార్ రెడ్డి, సంజయ్ కుమార్ , గోమతి , దేవిక , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని చేసిన నేదురుమల్లి

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి లోని ఎన్టీఆర్ కాలనీలోని రాములవారి గుడి వద్ద శ్రీ భావనా రుషి క్లస్టర్ అభివృద్ధి పథకం ద్వారా మొదటి విడత మంజూరైన నిధులతో లబ్ధిదారులకు చేనేత పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నా ...ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు,వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి . మొదటగా వారి చేతులు మీదగా చెట్టు నాటించారు. తరువాత చేనేత కార్మికుల గురించి మాట్లాడుతూ చేనేత వస్త్రాలు వల్లన మన వెంకటగిరి కి ఎంతో కీర్తి వచ్చినదని వివరించారు ఆంధ్ర రాష్ట్రా అభివృద్ధికి మన ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏ విధంగా కృషి చేస్తున్నారో అదేవిధంగా వెంకటగిరి నియోజవర్గ అభివృద్ధికి ఎప్పుడు ముందు ఉంటానని వివరించినారు. మీరు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా నన్ను కలిసి చెప్పవచ్చని భరోసా ఇచ్చినారు. అనంతరం చేనేతపరికరాలును వారి చేతుల మీదుగా అందించిన్నారు ఈ కార్యక్రమంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ అఫ్ హ్యాండ్లూమ్స్ టెక్నాలజీ అధికారులు, వార్డ్ కౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు అండగా ఉంటాం..

విశాలాంధ్ర - తిరుపతి : అన్ని వర్గాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు సురేంద్ర నాయుడు తెలిపారు. శుక్రవారం కపిల తీర్థం రోడ్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలకు అన్ని వైఎస్ఆర్ పార్టీ తూట్లు జరిగిందని గుర్తు చేశారు. ఎన్నికలు సమీపిస్తున్నాయి .ప్రతి నాయకుడు కార్యకర్త సైనికులు లాగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఏం చేస్తామనేది విస్తృతంగా ప్రతి ఇంటికి తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మహానాడు కార్యక్రమంలో ప్రధానంగా ఆరు అంశాలు తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ మాట్లాడుతూ మహానాడు శత జయంతి ఉత్సవాలు రాజమహేంద్రవరంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మహానాడులో మహాశక్తి. తల్లికి వందనం. దీపం. ఉచిత బస్సు ప్రయాణం. యువగలం పేరుతో నిరుద్యోగ భృతి తో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించడం తోపాటు అన్నదాన పథకం. బీసీలకు రక్షణ చట్టం. ఇంటింటికి మంచినీరు పథకం. ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపుచేయడం ఇలాంటి పథకాలను ఎన్నికల మేనిఫెస్టోలో తీసుకురావడం జరుగుతున్నదని వివరించారు. గతంలో కూడా ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బాదుడే ,బాదుడు.ఇదేమి కర్మ లాంటి కార్యక్రమాలను కూడా చేయడంతో పాటు గత నాలుగు సంవత్సరాల పరిపాలనలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మించి మోసం చేయడం జరిగిందని కార్యక్రమాల ద్వారా ప్రజల నుంచి మంచి స్పందన రావడం జరిగింది అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాలను తీసుకురావడం జరుగుతుందని భరోసా ప్రజలకు మన ద్వారా తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ. బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఊ కా విజయ్ కుమార్. రాష్ట్ర కార్యదర్శిలు సూ రా సుధాకర్ రెడ్డి. బుల్లెట్ రమణ. కార్పొరేటర్ ఆర్. సి. మునికృష్ణ. నగరకార్యదర్శి మహేష్ యాదవ్. నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ..సింధుజ. తెలుగుదేశం పార్టీ నాయకులు కంకణాల రజనీకాంత్. బీసీ కృష్ణ యాదవ్. ఉ ట్ల సురేందర్. వివేక్ .నాయుడు.రుద్రకోటి సదాశివం. తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దండి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మార్కెట్ యార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మార్కెట్ కమిటీ మొదటిసమీక్ష సమావేశంలో మాట్లాడారు.పీలేరు మార్కెట్ కమిటీ పాలకమండలి మొట్టమొదటి సమావేశంగురువారము మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశానికి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ రెడ్డిలు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ కమిటీని అభివృద్ధికి నూతన మార్కెట్ కమిటీ కృషి చేయాలని అన్నారు. త్వరలో రైతు బజార్లు ఏర్పాటు చేసి రైతులు పండించిన కూరగా యలను అమ్ముకునే విధంగా తగు ఏర్పాటు చేయాలని సూచించారు. మార్కెట్ యార్డ్ ఆవరణంలో మూగ జీవి లకు తాగునీరు, మొక్కలు ఏర్పాటు చేయటం, మరుగుదొడ్లను నిర్మించడం పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని కమిటీ సభ్యులకు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్ రెడ్డి కుమారుడు జీవి రాకేష్ రెడ్డి రేపటినుండి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతుందని మండలంలోని కార్యకర్తలు ,నాయకులు, వైయస్ఆర్పి అభిమానులు, అధికారులు పాల్గొని ప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను వివరించడం జరుగుతుందని అన్నారు. జీవి రాకేష్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా మాటలాడుతు పీలేరు పంచాయతీ తో పాటు మార్కెట్ యార్డు అభిరుద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దండు జగన్మోహన్ రెడ్డి,సర్పంచ్ డాక్టర్ హబీబ్ బాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నరేష్ రెడ్డి మల్లికార్జున వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యాపారస్తులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం : సర్పంచ్

విశాలాంధ్ర-పీలేరు: వ్యాపారస్తులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా తెలిపారు. గురువారం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జివి శ్రీనాథరెడ్డి, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి, రాకేష్ రెడ్డి, గోశాలను పీలేరు పంచాయతీ కార్యాలయంలో ఆవిష్కరించారని తెలిపారు. అనంతరం వారపు మార్కెట్‌లో చేపల వ్యాపారులకు గదులు కేటాయించడం జరిగిందని తెలిపారు . అనంతరం పూల వ్యాపారుల గదుల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అనంతరం మార్కెట్ కమిటీలో బోర్డు సమావేశంలో పాల్గొన్నారు.

రసవత్తరంగా చంద్రగిరి ఐపీఎల్ ఫైనల్స్..!

-ఎర్రావారిపాళెం విజేతగా పి.వడ్డిపల్లి జట్టు

-రామచంద్రాపురం మండలం విజేతగా సికేపల్లి పంచాయతీ జట్టు

- విజేతలకు రూ.5 లక్షలు నగదు బహుమతులు అందజేత

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గ యువతను క్రీడా రంగంలో ప్రోత్సహించడమే కాకుండా స్నేహ పూర్వక వాతావరణం కలిగించడం కోసం తుమ్మలగుంట వేదికగా చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే వైఎస్ఆర్ గ్రామీణ మెగా క్రికెట్ టోర్నమెంట్ (చంద్రగిరి ఐపీఎల్) నిర్వహిస్తున్నారు. గత 25 రోజులుగా హోరాహోరీ పోరుతో సాగిన చంద్రగిరి ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఎట్టకేలకు ఫైనల్స్ కు చేరుకుంది. మండల స్థాయి ఫైనల్ మ్యాచ్ లో భాగంగా శుక్రవారం ఉదయం ఎర్రవారి పాళెం మండలం నుంచి బోడేవాండ్లపల్లికి చెందిన పి.వడ్డిపల్లి ఎలవెన్స్ జట్టు, చెరుకువారి పల్లి నుంచి బబ్లూస్ ఎలవెన్స్ జట్టుల మధ్య రసవత్తరమైన పోటీ జరిగింది. టాస్ గెలచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న పి.వడ్డిపల్లి ఎలవెన్స్ జట్టు 15 ఓవర్లకు 129 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ ఎంచుకున్న బబ్లూస్ ఎలవెన్స్ జట్టు ప్రారంభం నుంచే పేలవంగా ఆట ఆడటంతో 75 పరుగులకే ఆల్ అవుట్ అయ్యారు. దీంతో 54 పరుగుల భారీ స్కోరుతో పి.వడ్డిపల్లి ఎలవెన్స్ జట్టు ఎర్రవారిపాళెం మండలం విజేతగాను బబ్లూస్ ఎలవెన్స్ జట్టు రన్నర్స్ గాను నిలిచారు. ఈ పోటీలో అత్యుత్తమ పరుగులు సాధించిన మహేంద్ర బెస్ట్ బ్యాట్స్ మెన్ గా, ఎం.వెంకటేష్ బెస్ట్ బౌలర్‌గా, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ వెంకటేశ్వర సాధించారు. రామచంద్రాపురం మండలం... రామచంద్రాపురం మండల స్థాయి ఫైనల్స్ మ్యాచ్ లో సీకే పల్లి పంచాయతీ జట్టు, సి.రామాపురం ఎలెవన్స్ జట్టుల మధ్య తీవ్ర పోటీ జరిగింది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సీకే పల్లి పంచాయతీ జట్టు నిర్ణీత 15 ఓవర్లకు 140 పరుగులు సాధించారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన సి.రామా పురం ఎలెవన్స్ జట్టు 15 ఓవర్లకు 123 పరుగులకు పరిమితం కావడంతో 18 పరుగుల తేడాతో సికేపల్లి పంచాయతీ జట్టు విజేతగా నిలిచారు. బెస్ట్ బ్యాట్స్ మన్ గా భాస్కర్, బెస్ట్ బౌలర్ గా గోపి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ పురుషోత్తంలకు అందించారు. విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతుల అందజేత ఎర్రావారిపాళెం మండల స్థాయి ఫైనల్స్ లో విజేతగా నిలిచిన బోడేవాండ్లపల్లికి చెందిన పి.వడ్డిపల్లి ఎలవెన్స్ జట్టుకు తుడా వీసీ హరిక్రిష్ణ, మాజీ ఎమ్మెల్యే శ్రీనాథ రెడ్డిల చేతులు మీదుగా ట్రోఫీతో పాటు లక్ష రూపాయలు నగదు బహుమతి అందించారు. అలాగే రన్నర్స్ గా నిలిచిన చెరుకువారిపల్లి బబ్లూస్ ఎలవెన్స్ జట్టుకు రూ.75వేలు, 3వ స్థానంలో నిలిచిన నెరబైలు-2 జట్టుకు రూ.50వేలు, 4వ స్థానంలోని నెరబైలు -1 జట్టుకు రూ.25 వేలు నగదు బహుమతులను అందించారు. మొదటి బహుమతిగా సికేపల్లి పంచాయతీ జట్టుకు ట్రోఫీతో పాటు ఒక లక్ష రూపాయలు, రన్నర్స్ గా నిలిచిన సి.రామాపురం ఎలెవన్స్ జట్టు కు ట్రోఫీ రూ.50 వేలు 3వ స్థానంలో కొత్త వేపకుప్పంకు చెందిన వీపీకే ఎలెవన్స్ జట్టుకు రూ.50 వేలు, 4వ స్థానంలో నిలిచిన నడవలూరు ఎలెవన్స్ జట్టుకు రూ.25 వేలు నగదు బహుమతులు అందజేశారు. క్రీడా మైదానంలో సందడే.. సందడి.. ఎర్రవారిపాళెం, రామచంద్రాపురం మండలాల ఫైనల్స్ మ్యాచ్ లో క్రీడాకారు లు సిక్సర్ల మోత మోగిస్తూ బంతులను బౌండరీలు దాటించడంతో ప్రేక్షకులు సిక్స్ కొట్టిన ప్రతి సారి కేరింతలు పెట్టి సందడి చేశారు. ఉత్కంఠ భరితంగా సాగిన పోరులో గెలిచిన జట్టుల తరపున వచ్చిన ప్రేక్షలు, క్రీడాభిమానులు భారీగా టపాకాయలు పేల్చి మైదీనంలో సంబరాలు చేసుకున్నారు. టోర్నమెంట్ నిర్వాహకులు, యువనేత చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని భుజాలపైకి ఎత్తుకుని గంతులు వేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.

రక్తదానం పై విద్యార్థులు అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-పీలేరు:-రక్తదానంపై ఇప్పటికి సమాజంలో కొన్ని అపోహాలు అనుమానాలు నెలకొని ఉన్నాయని వాటిని పారద్రోలేందుకు కృషి చేయాలని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్ విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. పీలేరు సిఎస్ఆర్ డిగ్రీ కళాశాల బీకాం విద్యార్థులు తమ తృతీయ ఏడాదిలోని కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టుల భాగంగా గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల మరో ముగ్గురి ప్రాణాలు కాపాడిన వారమవుతామన్న సత్యం గ్రహించక ఇప్పటికే చాలామంది తమ రక్తం ఇవ్వడానికి వెనుకంజ వేస్తుండడం శోచనీయమన్నారు కమ్యూనిటీ సర్వీసెస్ ప్రాజెక్టులో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న విద్యార్థులు తమ అనుభవాలను తమ గ్రామాల్లోని సామాన్య ప్రజలతో పంచుకొని వారిని చైతన్యవంతుల్ని చేయాలన్నారు. అనంతరం శిబిరంలో విద్యార్థులు అందించిన 40 యూనిట్ లను ఆయా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకుకు తరలించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ చింతల విజయభాస్కర్ రెడ్డి ల్యాబ్ టెక్నీషియన్ మున్నాఫ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుకదారులకు అడ్డుకట్ట వేసిన గూడూరు ఆర్డీవో

విశాలాంధ్ర -చిట్టమూరు: మండల పరిధిలోని రొయ్యలు కాలువ పరిధిలో ఆలేటిపాడు, చిట్టమూరు, చిట్టమూరు అగ్రహారం,రాఘవేంద్రపురం పలుచోట్ల అక్రమ ఇసుక రవాణా దారిలకు చిట్టమూరు తాసిల్దార్ శ్రీనివాసులు గురువారం అడ్డుకట్లు వేయించగా శుక్రవారం గూడూరు ఆర్టీవో కిరణ్ కుమార్ పరిశీలించారు. మండలంలో గత కొంతకాలం నుండి కొంతమంది ట్రాక్టర్ల యజమానులు ప్రభుత్వ భవనాలకు ఇసుక పర్మిషన్లు మండల ఎంపీడీవో వద్ద తీసుకొని రాత్రి పగలు తేడా లేకుండా వారి ఇష్టం సారంగా ఇసుకను అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించడంతో పలు దఫాలో అధికారులను ప్రజలు నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు పలువురిని అక్రమ ఇసుకదారులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ అక్రమా ఇసుక రవాణా రోజురోజుకు చిట్టమూరు మండలంలో అధికమవుతుండడంతో ఈ విషయంపై స్పందించిన గూడూరు ఆర్డీవో చిట్టమూరు తాసిల్దార్ కి సూచనలు ఇచ్చి, ఎక్కడనుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఆధారులను అంతా లోతైన గోతులు తీసి రాకపోకలు జరగనీకుండా ఆపాలని ఆర్డీవో సూచించడంతో గురువారం చిట్టమూరు తాసిల్దార్ శ్రీనివాసులు తమ సిబ్బందితో కలిసి జెసిబిని తీసుకుని వెళ్లి ఇసుక అక్రమంగా తరలిస్తున్న దారిలును లోతైన గోతులను తీయడం జరిగింది. శుక్రవారం గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ ఈ ప్రాంతాన్ని సందర్శించి, అనంతరం మండల తాసిల్దార్ కార్యాలయంలో అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ యువరాజ్, ఈవోపీఆర్డి మనోహర్ గౌడ్, వీఆర్వో యాదవయ్య, పలువురు అధికారులు ఉన్నారు.

వైసీపీలో పదవుల గోల

అనర్హులకు అగ్రతాంబూలం - పెరుగుతున్న అసంతృప్తి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి వైసీపీలో పదవుల గోల ఎక్కువైంది. అనర్హులకు అగ్రతాంబూలం వేశారనే విమర్శ బలంగా ఉంది. ఆది నుంచి పార్టీ అభివృద్ధికి కష్టపడిన నేతలు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. అధినాయకుడు పైకి ఒక రకంగా... లోపల మరో రకంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణ ఉంది. డబ్బున్న వారికి పదవులు కేటాయిస్తూ మిగిలిన కార్యకర్తలను గాలికి వదిలేశారంటూ నేతలు మండిపడితున్నారు. అధిష్టానం సైతం అసలైన కార్యకర్తలను పట్టించుకోకుండా నాయకుడు చెప్పిన విధంగా వ్యవహరిస్తుండటం మరింత అసంతృప్తికి కారణమవుతోంది. వైసీపీ అధికారంలోకి వచ్చి ఇప్పటికి నాలుగేళ్లు పూర్తవుతోంది. మరో ఏడాదిలోపే ఎన్నికలు రాబోతున్నాయి. అయితే ఆ పార్టీలో పదవుల పందేరం తీవ్ర రూపం దాల్చుతోంది. నాయకుడి కోసం ఇతర పార్టీల నుంచి వైసీపీ వస్తే తగిన శాస్తి చేశారని నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగేళ్లు పూర్తయిపోతున్నా ఇప్పటికీ పదవులు రాక పోవడంతో పలువురు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత టౌన్ బ్యాంకు, పాల సరఫరా సంఘం, శ్రీకాళహస్తీశ్వరాలయ ట్రస్ట్ బోర్డు, వ్యవసాయ మార్కెట్ కమిటీ, సింగిల్ విండో, వరదరాజస్వామి ఆలయం బోర్డులను నియమించింది. శ్రీకాళహస్తీశ్వరాలయ ట్రస్ట్ బోర్డులో సభ్యుల పదవి కోసం ఎంతో మంది నాయకులు ఎన్నో ఆశలు పెట్టుకున్నా వారికి మొండిచెయ్యి చూపించి తమకు అవసరమైన వారికే పదవులు ఇచ్చారనే అపవాదును మూటగట్టుకు న్నారు. ఇటీవల కొత్తగా పట్టణంలో బాగా డబ్బున్న నాయకులు తమకు ఎన్నికల్లో అవసరమవుతున్నారనే నెపంతో ఎప్పుడూ లేని విధంగా ఎనిమిది మంది ప్రత్యేక ఆహ్వానితులను నియమించారు. ఉన్న ట్రస్ట్ బోర్డుపై ఎన్నో విమర్శలు. సభ్యుల మధ్య సఖ్యత లేదు. సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన ధర్మకర్తల మండలి ఆలయ పరిపాలన వ్యవహారాల్లో, ఆలయ కాంట్రాక్ట్ విషయాల్లో తలదూరుస్తోందనే విమర్శలు ఎదుర్కొంటోంది. ఇవి చాలదన్నట్లు ప్రత్యేక ఆహ్వానితులను నియమించారు. అసలు వీరు ఎందుకు నియమించారో, వీరికి ఆలయంపై ఏ మాత్రం అవగాహన ఉందో... అసలు ఏం సలహాలిస్తారో అర్థం కాని పరిస్థితి. పోనీ వీరేమైనా పార్టీలో జెండాలు మోసిన వారా అంటే అదీ లేదు. ఒక్కరంటే ఒక్కరికి కూడా పార్టీకీ సంబంధం లేకుండా పదవులు ఇచ్చారని నాయకులు వాపోతున్నారు. పలు పార్టీల నుంచి ఎంతో మంది నాయకులు వైసీపీలో నాయకుడి హామీతో పార్టీ తీర్థం తీసుకున్నారు. చాలా మంది ఆది నుంచి పార్టీలో జెండాలు మోసి ఇప్పటికీ కష్టపడుతున్నారు. ఇలాంటి వారికి మొండి చెయ్యి మిగిలింది. ఇక మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు విషయం కొస్తే ఆయన పార్టీలోకి తీసుకొచ్చేందుకు అటు జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో పాటు ఎంతో మంది నాయకులు కృషి చేశారు. పార్టీ భారీ విజయం సాధించడంతో ఆయన్ను గురించి కనీసం పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఎన్నికల ముందు పనిచేసినా తమ పార్టీ గాలి వీచిందని ఇందులో ఆయన చేసింది ఏమీ లేదనే విధంగా స్థానిక పార్టీ నాయకుడు వ్యాఖ్యానించడం కొసమెరుపు. ఆయనకు సంబంధించి ఏదైనా పనులు కానీ... ఆయన కార్యకర్తలకు ఏదైనా సమస్యలు వస్తే అధికారులను సంప్రదించినా స్థానిక నాయకులు పరిష్కారం కాకుండా అడ్డుకున్నారనే విమర్శలు ఉన్నాయి. కొసమెరుపు ఏమంటే టీడీపీలో ఉంటూ పదవికి రాజీనామా చేసిన ఓ నాయకుడుకి చేరిన రోజే ఎమ్మెల్సీ ఇచ్చి కట్టబెట్టారు. కానీ పార్టీకి కష్టపడ్డ నాయకుడి విషయంలో మాత్రం మొండిచెయ్యే చూపించారు. ఇక ఇటీవల వరదరాజ స్వామి ఆలయానికి కూడా బోర్డును ఏర్పాటు చేసి పట్టణంలో పార్టీకి ఉపయోగపడే వారిని ఇందులో నియమించారనే విమర్శలు ఉన్నాయి. ఈ పదవులు పొందిన వారిలో ఒక్కరంటే ఒక్కరు కూడా పార్టీకి సేవ చేసిన వారు లేరు. అంతా పైసలున్న వారికి ఇందులో ప్రాధాన్యం కల్పించారని కింది స్థాయి కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఉన్న ఏడాదిలోపు ఏం పదవులిచ్చి ఏం లాభమంటూ ప్రశ్నిస్తున్నారు. వైసీపీ అధినాయకత్వం ఇకనైనా మేల్కొక పోతే పార్టీకి తీరని నష్టం జరగడం ఖాయమని పలువురు అంటున్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

పూతలపట్టు టిడిపి అభ్యర్థిగా మురళి

విశాలాంధ్ర -చిత్తూరు: పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మురళిని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఎంపిక చేశారు. శుక్రవారం విజయవాడలో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పూతలపట్టు నియోజకవర్గానికి చెందిన పలువురు టిడిపి నేతలు పార్టీ అధినేత తో సమావేశం అయ్యారు. పూతలపట్టు మండలానికి చెందిన మురళిని పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు.

ఆర్కే బీబీ పేటలో పెయ్యదూడల ప్రదర్శన

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల పరిధిలోని ఆర్కే విభిపేటలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పెయ్య దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచి దివ్య దుష్యంతు మాట్లాడుతూ ఆర్కే విభిపేట పార్టీ రైతులు వ్యవసాయం కంటే పాడిమీద ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారని అందుకే పాలకు మంచి ధర ఇవ్వవలసిందిగా కోరారు. ఎం ప్రభాకర్ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ పశు బీమా ఉచిత, పశు అంబులెన్స్ 1962 గురించి వివరిం చారు. ఆర్బికే వ్యవస్థల ప్రాముఖ్యం, దూడల పెంపకంలో పాడి రైతుల పాత్ర గురించి విపుల ంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వాసు, చిత్తూర్ డి ఎల్ డి ఏ చైర్మన్ సంతోష్, డాక్టర్ గోవిందయ్య, డాక్టర్ హేమ కుమార్, వి ఏ, ఎస్ కార్వేటినగరం డాక్టర్ కృష్ణ శశిధర్ రెడ్డి, రమేష్, వెటర్నరీ సిబ్బంది గోపాలమిత్ర సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి రైతులు సహకరించాలి

భూసర్వే పరిశీలనలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన భూసేకరణలో రైతులు సహకరించాలని స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. భూ సర్వే ప్రక్రియలో భాగంగా శుక్రవారం నాగలాపురం మండలం సురుటుపల్లి కస్తూరి నాయుడు కండ్రిక వద్ద బైపాస్ రోడ్డు ప్రతిపాదిత మార్గంలో సెంటర్ హద్దురాయిని ఆయన వేసి భూ సర్వేను ప్రారంభించారు.ముఖ్య అతిథులుగా సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి,మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ అపరంజి రాజు,పిచ్చాటూర్ వైఎస్ఆర్సిపి నాయకులు పాల పద్మనాభం,సత్యవేడు వైఎస్ఆర్సిపి మండల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణం ఐదు దశాబ్దాల ప్రజల ఆకాంక్షాన్నారు.గతంలో బైపాస్ రోడ్డు నిర్మాణానికి శిలాఫలకం వేసిన అప్పటి రాజకీయ నేతల కుతంత్రాలు వల్ల కార్యాచరణలోకి రాలేదు అన్నారు. అయితే తాను ఎమ్మెల్యేగా గెలిచిన మరు క్షణం నుంచి దాసు కుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామన్నారు.ఈ నేపథ్యంలోనే దీనిపై కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపడంతో నేటికి నిధులు మంజూరు అయిందన్నారు.అయితే ఐదు దశాబ్దాల బైపాస్ రోడ్డు నిర్మాణ కల నెరవేరాలంటే రైతులందరూ సహకరించడం తప్పనిసరి అన్నారు భూములు. కోల్పోతున్న నిర్వాసితులందరికి ఆమోదయోగ్యమైన పరిహారం చెల్లించడం జరుగుతుంది అన్నారు.అలాగే బైపాస్ రోడ్డు నిర్మాణంలో ఇండ్లు పూర్తిగా కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ స్థలాలు కూడా కేటాయించడం జరుగుతుందన్నారు.ఎట్టి పరిస్థితులను నిర్వాసితులకు పరిహారం చెల్లింపులో న్యాయం జరుగుతుందన్నారు.కానీ దాసుకుపం బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకోవడానికి కొందరు రైతులను రెచ్చగొట్టడం సబబు కాదన్నారు.బైపాస్ రోడ్డు నిర్మాణం లేకపోవడం వల్ల ప్రతి వాహనం తమిళనాడు ఊతుకోట మీదుగా ఇటు దాసుకుప్పం,అటు నాగలాపురం వెళ్తున్న పరిస్థితి ఉన్నందువల్ల వాహనదారులకు తమిళనాడు పోలీసుల నుంచి ఇబ్బందులు ఎదురవుతున్నట్టు ఆయన గుర్తు చేశారు.తద్వారా లక్షల రూపాయలు పన్ను తమిళనాడు ప్రభుత్వానికి చేరుతున్నట్టు ఆయన చెప్పారు.దాసు కుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తయితే సరిహద్దు ప్రాంతంలో భూముల విలువ భారీగా పెరుగుతుందన్నారు.అంతకుముునుపు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భూ సర్వే సెంటరు హద్దురాయిని కస్తూరి నాయుడు కండ్రిక వద్ద వేశారు.అనంతరం మహిళలు కొందరు తమ భూములు రోడ్డు నిర్మాణంలో పోతున్నట్టు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై భూములు కోల్పోతున్న వారందరికీ ఆమోద యోగమైన పరిహారం చెల్లిస్తామని,ఆధైర్య పడాల్సిన పని లేదన్నారు.ఈ కార్యక్రమంలో దాసుకుప్పం గ్రామ సర్పంచ్ రవి రెడ్డి, సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు సురేష్,మాజీ సభ్యులు జయప్రకాష్,వైఎస్ఆర్సిపి మండల నాయకులు సింధు శ్యామ్, సుబ్రహ్మణ్యం,మనీ,తొక్కయ్య సురుటుపల్లి వీఆర్వో సుకుమార్, నాగభూషణం,చంద్రిక,మండల కమ్యూనిటీ సర్వేయర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరి భాధ్యత

- ఆర్డీవో కేఎస్ రామారావు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని శ్రీకాళహస్తి ఆర్డీవో కేఎస్ రామారావు అన్నారు. అంతర్జాతీయ భాలకార్మిక దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని తిరుపతి ప్రగతి సంస్థ వారు ముద్రించిన కరపత్రాలు, గోడ పత్రికలను శుక్రవా రం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రామారావు మాట్లాడుతూ 18ఏళ్ల లోపు వయసు ఉన్న పిల్లలను ఎవరూ పనికి పెట్టుకోరాదన్నారు. అలా ఎవరైనా పిల్లలను పనికి పెట్టుకుంటే వారిపై బాల కార్మిక చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఇక ప్రగతి సిబ్బంది మాట్లాడుతూ తమ సంస్థ ఆద్వర్యంలో శ్రీకాళహస్తి, రేణిగుంట ఏర్పేడు మండలాలలో ఏడు రోజుల పాటు అవగాహనా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సిబ్బంది ప్రభాకర్, రామచంద్రయ్య పాల్గొన్నారు.

మహిళల భద్రత కొరకు “ప్రతి గడపకి మహిళా పోలీస్” యాప్

రాష్టంలోనే తొలిసారిగా చిత్తూరులో ఆవిష్కరణ

విశాలాంధ్ర -చిత్తూరు: మహిళల భద్రత కోసం చిత్తూరు జిల్లా పోలీసు యంత్రాంగం ప్రతి గడపకు మహిళా పోలీస్ అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీనికి సంబంధించిన ప్రత్యేక యాప్ ను అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి శుక్రవారం చిత్తూరు నగరంలో ఐదవ డివిజన్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఇంటి కి మహిళా పోలీసులు వెళ్లి మహిళలతో మమేకమై మనసు పెట్టి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడమ వారికి లక్షణా భద్రత కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతీ గడపకి మహిళా పోలీస్ కార్యక్రమాన్ని రాష్ట్రంలో తొలిసారిగా ప్రతిష్టాత్మకంగా ఈ జిల్లాలో చేపట్టినట్లు చెప్పారు. దీన్ని మహిళా పోలీసులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహిళల భద్రత వారి రక్షణే ధ్యేయంగా నిర్వహించే సర్వేలో బాగంగా ప్రతి ఇంటికి వెళ్ళే మహిళా పోలీసులు సాధారణంగా కాకుండా వారితో మమేకమై వారితో మనసుపెట్టి మాట్లాడి వారి యొక్క స్థితిగతులను తెలుసుకొని వారికి అనుగుణంగా మాట్లాడి సమస్యలను తెలుసుకొని చిత్తూరు పోలీసు వారు ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో పొందుపరచాలని తెలిపారు. ప్రతి గడపకి వెళ్ళిన సమయంలో ఆ ప్రదేశంలో ఏం జరుగుతోంది ఏదైనా సంఘవ్యతిరేఖ పనులు లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలు ఏవైనా జరుగాతాయ అనే దాని పై ఆరా తీసి ఈ విషయమై ఆ ప్రాంత పోలీస్ అధికారికి తెలియజేసి ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. మాములుగా భూ తగాదాలు మరియు లైంగిక అసూయ వలన నేరాలు ఎక్కువ జరుగుతున్నాయని కనుక ఈ సర్వే వలన ఇటువంటివి ముందుగా అరికట్టే అవకాశం ఉందని తెలిపారు. ఇందులో మహిళా పోలీసుల పాత్ర ఎంతో కీలకమైనదని కావున వారు ఎంతో ఉత్సాహంగా వారి కర్తవ్యాన్ని నిర్వర్తించాలన్నారు.జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్ళే మహిళా పోలీసులు పరాయి వ్యక్తిల కాకుండా ప్రజలతో కలిసి వారి కుటుంబం లో ఒకరిల కలిసిపోయి ప్రతి ఇంటి ఆడ బిడ్డ సమస్య పరిష్కరించే దిశగా పనిచేయాలని తెలిపారు. మహిళలకు సేవ చేసేందుకు మరొక మహిళగా ఇది ఒక సువర్ణ అవకాశం అని వారి ఇంటిలో మీరు ఒక అక్కగా, చెల్లిగా వారికి భరోసా ఇవ్వాలని తెలిపారు. ఈ మధ్య కాలంలో గృహిణిలను లక్ష్యంగా చేసుకొని సైబర్ మోసగాళ్ళు సైబర్ నేరాలు చేస్తున్నారని కనుక ప్రతి గడపకి వెళ్ళిన సమయంలో వారికి సైబర్ నేరాల గురించి కూడా అవగాహన కల్పించాలని మహిళల పై జరిగే ఇతర నేరాల గురించి వాటి శిక్షల గురించి ప్రతి మహిళకు వివరించి, వారిని చైతన్య పరిచి వారు ఎలా జాగ్రత్త పడాలి అనే దాని పై కూడా వారికి వివరించాలన్నారు. మహిళలకు ఎంతో ముఖ్యమైన పోక్సో చట్టం గురించి క్లుప్తంగా వివరించాలని ప్రతి మహిళా మొబైల్ లో దిశా యాప్ ను ఇన్స్టాల్ చేయించాలని తెలిపారు. జిల్లాల తొలివిడతగా ఈ కార్యక్రమాన్ని 35 పోలీస్ స్టేషన్ల పరిధిలో 35 వార్డుల్లో చేపట్టినట్లు తెలిపారు.అనంతరం సర్వే సమయంలో ప్రతి ఇంటిలో ఇవ్వడానికి మహిళలకు ఉపయోగపడే అంశాలను పొందుపరిచిన “ప్రతి గడపకి మహిళా పోలీస్” బ్రౌచార్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షన్మోహన్ చిత్తూరు మునిసిపల్ కమీషనర్ జె.అరుణ, నగర మేయర్ ఆముద, 5వ డివిజన్ కార్పొరేటర్ హరిణి రెడ్డి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎల్.సుధాకర్, అడిషనల్ ఎస్పీ ఎస్.ఇ.బి. శ్రీలక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర - కార్వేటినగరం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం కార్వేటి నగరం పీహెచ్సీలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది శ్రీనివాసులు, ప్రసాద్లు మాట్లాడుతూ కాంట్రాక్ట్ బేసిక్ కింద హెల్త్ అసిస్టెంట్లుగా పని చేస్తున్నామని తమ ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి పర్మినెంట్ చేస్తూ జీవో ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అలాగే డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది , అమ్రేష్, వెంకట్ రాజు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

దళితులుగా పుట్టడమే నేరమా

- ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: దళిత కులంలో పుట్టడమే తాము చేసుకున్న నేరమా అని పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు ప్రశ్నించారు. శుక్రవారం బలిజపల్లెలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగలి వారి పల్లె గ్రామంలో గురువారం జరిగిన సంఘటనలను వివరించారు .టిడిపి నాయకులకు ఆ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నేర్పించిన సంస్కృతి ఇదేనా అని ప్రశ్నిం చారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు అధికారులు తో కలిసి గ్రామంలో పర్యటించేందుకు వెళ్లిన తన పట్ల తన తోటి నాయకుల పట్ల ఆ గ్రామంలోని టిడిపి నేతలు కార్యకర్తలు వ్యవహరించిన తీరు ఆయన ఖండించారు .అగ్రకుల దురహంకారంతోనే కేవలం తాము దళిత కులస్తులమనే తమను కించపరిచే విధంగా వ్యవహరించారన్నారు. ఇదివరకే ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి పట్ల కూడా ఇదే విధమైన వ్యవహార శైలిని ఆలంబించారని పేర్కొన్నారు. అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా టిడిపి కార్యకర్తలు వ్యవహరించడం శోచనీయమని తెలిపారు అనంతరం మండల కేంద్రమైన బంగారుపాళ్యంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కాగా ఇప్పటికే ఈ వివాదంపై ముగ్గురు టిడిపి కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ ఘటన పట్ల దళిత ప్రజా ప్రతినిధులను అగౌరవపరిచే విధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని బంగారుపాలెం జడ్పిటిసి సోమశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు .ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి ,కో ఆప్షన్ నెంబర్ ఫిరోజ్ అహ్మద్ (అన్ను) నాయకులు శరత్ రెడ్డి ,సర్పంచ్ కావలి శ్రీనివాసులు పి.బి లక్ష్మి ప్రసన్నకుమార్, కిషోర్ కుమార్ రెడ్డి, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్

విశాలాంధ్ర-తొట్టంబేడు: అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. మండల పరిధిలో నిబంధనలు పాటించకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తుండటంతో దాడులు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాఘవేంద్ర హెచ్చరించారు.

తిరుపతిలో 51 వాలెంటీర్ల పోస్టులకు ధరఖాస్తు చేసుకోండి

- కమిషనర్ హరిత

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని సచివాలయాల్లో 51 వాలెంటీర్ల పోస్టులు ఖాళీగా వున్నాయని, అర్హులైన వారు ఈ నెల 18వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఐఏఎస్ శుక్రవారం ఓక ప్రకటనలో తెలియజేసారు. దరఖాస్తుదారులు తిరుపతి పరిధిలో నివాసితులై 10 పాసై వుండాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నియమించుకొను వాలంటీర్ల సంఖ్యలో 50 శాతం మహిళలకు కేటాయించడం జరిగిందన్నారు. ధరఖాస్తులను ఆన్లైన్ లో ఈ వెబ్ సైట్ నందు http://gram awa rdsachivalayam. ap.gov.in/ GSWS/Home/Main-Application->volunteer Recruitment కు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపిక అయిన వాలంటీర్ కు నెలకు ఐదు వేల రూపాయలు గౌరవ వేతనము ఇవ్వడం జరుగుతుందని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు.

వారాహి యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ నెల 14వ తేదీ బుధవారం నుంచి ప్రారంభించనున్న వారాహి యాత్ర పోస్టర్లను ఆ పార్టీ నేతలు శుక్రవారం శ్రీకాళహస్తిలో ఆవిష్కరించారు. అంతకుమునుపు శ్రీకాళహస్తీశ్వర స్వామికి కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. ఈసందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసే నపార్టీ కార్యదర్శి కొట్టే సాయి మాట్లాడుతూ... వారాహి యాత్ర దిగ్విజయంగా జరగాలని... రాష్ట్రంలో అవినీతి పాలన అంతమొంది ప్రజాపరిపాలన రావాలని... ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి జనసేనపార్టీని ప్రజలకు మరింత దగ్గరచేసేందుకు ప్రారంభించిన ఈ యాత్ర విజయవంతం కావాలని కోరుకున్నారు. ఈ కార్యక్ర మంలో జనసేన నాయకులు కుమార్, మాధవమహేష్, మహిళా నాయకురాలు సునీత, జనసైనికులు చిరంజీవి, బద్రి, లోకేష్, రఘు, రాజశేఖర్, ప్రతాప్, చంద్ర, రాఘవ, నటరాజ్, మణికంత, సాయి, చరణ్ సాయి, ఢిల్లీబాబు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన మిద్దెల హరి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని శుక్రవారం తాడేపల్లిలోని ముఖ్య మంత్రి క్యాంప్ కార్యాల యంలో శ్రీకాళహస్తి శాసనస భ్యులు బియ్యపు మధుసూ దన్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పీవీ మిథున్ రెడ్డితో పాటు మాజీ ఆప్కో డైరెక్టరు మిద్దెల హరి కలిశారు. జగన్ను మిద్దెలహరి మొదట కలంకారి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి కొనసాగుతున్న మిద్దెల హరికి తగిన స్థానం కల్పిస్తా మని హామీ ఇచ్చారు. వైపీపీని తిరిగి అధికారంలోకి తీసుకురా వడానికి కృషిచే యాలని సూచించారు. నామినేటెడ్ పదవి ఇవ్వడం తన బాధ్యత అని శ్రీకాళహస్తిలో మధుసూ దన్ రెడ్డిని తిరిగి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

స్విమ్స్ నెఫ్రాలజిలో టెలీ మెడిసిన్ వ్యవస్థ ప్రారంభించాలి

- అధికారులకు టీటీడీ ఈవో ఆదేశం

విశాలాంధ్ర - తిరుపతి : కిడ్నీ వ్యాధులతో బాధపడే వారికి తగిన సలహాలు, సూచనలు, వైద్య సహాయం అందించడానికి నెఫ్రాలజి విభాగం టెలీ మెడిసిన్ వ్యవస్థను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. టీటీడీ జేఈవో సదా భార్గవి, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ తో కలసి శుక్రవారం ఆయన నెఫ్రాలజి, యూరాలజి విభాగాలను పరిశీలించారు. ఇన్ పేషంట్ వార్డులు, డయాలసిస్ వార్డులు, ఐ సి యూ విభాగాలను పరిశీలించారు. ఇక్కడ అందిస్తున్న సేవల గురించి తెలుసుకున్నారు. ఇంటి వద్దే డయాలసిస్ చేసుకునే అవకాశం ఉండి ఆసుపత్రికి వస్తున్న రోగుల గురించి ఈవో వివరాలు తెలుసుకున్నారు. డయాలసిస్ కోసం ఉపయోగించే బ్యాగులకు డిమాండ్ ఉందని డాక్టర్లు చెప్పారు. ఏపీ ఎం ఐడిసి చైర్మన్ డాక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి తో ఈవో అక్కడి నుండే ఫోన్ లో మాట్లాడి స్విమ్స్ కు డయాలసిస్ బ్యాగులను పంపాలని కోరారు. రోగులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. డయాలసిస్ చేయించుకుంటున్న పిల్లలకు పెన్షన్ రావడం లేదని బాధితుల కుటుంబీకులు ఈవో దృష్టికి తెచ్చారు. పెన్షన్ మంజూరు చేయించడానికి తమవైపు నుంచి సహాయం చేస్తామని ఈవో చెప్పారు. స్విమ్స్ హాస్టల్ విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న టిఫిన్, భోజనం నాణ్యత గురించి విద్యార్థులతో మాట్లాడారు.అనంతరం ఈవో ఆయా విభాగాధిపతులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ధర్మారెడ్డి మాట్లాడుతూ, ఆసుపత్రి నిర్వహణకు సంబంధించిన సాఫ్ట్ వేర్ లో ఎక్కడా ఇబ్బందులు ఎదురుకాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఐటి అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి సంబంధించిన ఇంజినీరింగ్ నిర్వహణ పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు చేయించుకోవాలని సూచించారు. నెఫ్రాలాజి, యూరాలజి విభాగాల పనితీరు బాగుందని అభినందించారు.టీటీడీ ఎఫ్ ఏ సీఎవో బాలాజి, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, యూరాలజి విభాగాధిపతి డాక్టర్ అనిల్ , డాక్టర్ శివకుమార్, డాక్టర్ నాగరాజు, జిఎం సురేష్ కుమార్, టీటీడీ ఐటి జిఎం సందీప్, ఈ ఈ ప్రసాద్, నర్సింగ్ ఎ డి ప్రభావతి పాల్గొన్నారు

ఉచిత వేసవి శిక్షణ శిబిరంముగింపు సమావేశాం

విశాలాంధ్ర- తిరుపతి : స్థానిక అన్నయ్య సర్కిల్ నందు (అల్ ఇండియా రేడియో వెనకాల) వున్న ప్రభుత్వ గ్రేడ్ -1 శాఖా గ్రంథాలయం తిరుపతి నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ముఖ్యాతిదిగా పాల్గొన్న చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నైనార్ మదుబాల ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ శిక్షణా శిబిరంలో నేర్చు కున్న అంశాలను నిత్యజీవితంలో ప్రతి ఒక్కరూ పాటించాలని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పుస్తక పఠనం అలవర్చుకోవడం వలన సమాజంలో జరుగుతున్న వాటిని తెలుసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చుని, విశిష్టతగా విచ్చేసినటువంటి వెంకటరమణ మండల రెవెన్యూ అధికారి తిరుపతి వారు మాట్లాడుతూ పిల్లలు సెల్ ఫోను పక్కన పెట్టి పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తాను చిన్నతనం నుండి గ్రంథాలయంలో చదివి ఈ స్థాయికి వచ్చానన్నారు. మరియు సమాధ్యక్షులు నడ్డి నారాయణ ఇంపాక్ట్ మోటివేషన్ ట్రైనర్ తిరుపతి వారు మాట్లాడుతూ 08- మే 2023 నుండి నేటి వరకు నిర్వహించిన ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని పిల్లలందరూ చాలా చక్కగా వినియోగించుకున్నారని తెలిపారు ఈ సందర్భంగా ఇంతటి అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులకు చేరువ చేసినటువంటి ఈ గ్రంథాలయ చైర్పర్సన్ శ్రీమతి మైనర్ మధుబాల గారిని ప్రశంసించారు ఇంకా ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా దామోదరం గోవింద ధామం ఫౌండర్ ప్రెసిడెంట్, పి గోపాల్ ముషీర్ అహ్మద్ మల్లేశ్వర రావు కడివేటి మునిరత్నం ఉపాధక, రెడ్డి ప్రసాద్ రవి లోకేష్ డ్రాయింగ్ మాస్టర్ శశి విద్యా సంస్థలు తిరుపతి మరియు గ్రంథాలయ అధికారి జే శివప్రసాద్ విద్యార్థులు పాఠకులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు .

నిత్యాన్నదానానికి రూ.3.26లక్షలు విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం గుంటూరు జిల్లా విశాఖ నగర్ కు చెందిన యార్లగడ్డ మౌలేశ్వరరావు కుమారుడు యార్లగడ్డ పవన్ కుమార్, పూర్ణిమ సౌభాగ్య లక్ష్మి పేరున రూ.3,26 ,254 లు అందజేశారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. ఈయన దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆల య పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యాన్నదాన ట్రస్టు ఆన్ లైన్ టిక్కెట్ విధానం ప్రారంభం

- లాంచనంగా ప్రారంభించిన చివిరెడ్డి హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మతల్లి ఆలయంలో ఇప్పటి వరకు జరిగిన మ్యాన్యువల్ టిక్కెట్ పంపిణీ విధానానికి స్వస్తి పలికి ఆన్ లైన్ టిక్కెట్ విధానానికి శ్రీకారం చుట్టారు. అలాగే ఆలయం వద్దకు వచ్చే అమ్మవారి భక్తులకు నిత్యాన్నదానం ఏర్పాటు చేయాలన్న తలంపుతో నిత్యాన్నదాన ట్రస్టును రిజిస్టర్ చేయించి దాతల నుంచి విరాళాలు స్వీకరణ చేపట్టారు. చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గురువారం అమ్మవారి ఆలయం వద్దకు చేరుకోగా ఆలయ ఈవో పుట్టా సుధాకర్ రెడ్డి, ఆలయ పాలక మండలి సభ్యులు సాదర స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో ఆన్ లైన్ టిక్కెట్ విధానం ద్వారా రూ.20లు చెల్లించి రెండు అర్చన టిక్కెట్లను హర్షిత్ రెడ్డి కొనుగోలు చేసి లాంచనంగా ప్రారంభించారు. ఆలయం వద్ద భక్తులకు నిరంతరం భోజన వసతి కల్పించేందుకు పాలక మండలి ఛైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి సారధ్యంలో కొత్తగా రిజిస్టర్ చేయించిన నిత్యాన్నదాన ట్రస్టు పత్రాలను చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి చేతులు మీదుగా అధికారులకు అప్పగించారు. మొట్టమొదటి దాతగా పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి.అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన నిత్యాన్నదాన ట్రస్టుకు మొట్టమొదటి దాతగా చంద్రగిరి పట్టణం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి రూ.10116లు చెల్లించారు. నిత్యాన్న దానం ప్రారంభించాలంటే సుమారు రూ.50 లక్షల మేరకు ఫిక్సిడ్ డిపాజిట్ వేయాల్సినందున దాతల సహాయంతో విజయవంతం చేయడానికి ట్రస్టును రిజిస్టర్ చేయించినట్టు ఆలయ కమిటీ ఛైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి వివరించారు. అమ్మవారి ఆలయంలో ఇప్పటికే ప్రతి శుక్రవారం సుమారు వెయ్యి మందికి తక్కువ లేకుండా భోజనం పంపిణీ చేస్తుండటంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి తెలిపారు. ఇకపై ప్రతి రోజు ఆలయంకు వచ్చే భక్తులు ఆకలితో తిరిగి వెళ్లక నిత్యాన్నదానం చేసేందుకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం శుభ సూచకమన్నారు. అమ్మవారి దయతో దాతలు ముందుకు వచ్చి తమ వంతు సాయంగా విరాళాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అమ్మవారి నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళాలు ఇవ్వదలచిన వారు చంద్రగిరి ఇండియన్ బ్యాంకు ఖాతా నెంబరు 727524056254, IFSC CODE: IDIB000T152 కు జమ చేయవచ్చునని తెలిపారు. ఆలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, యారాశి రామ్ తేజ రెడ్డి, మస్తాన్, బండారు చంద్రా, పలువురు పాలకమండలి సభ్యులుతో పాటు అధికారులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

సిలికా, ఇసుక మాఫీయాను అరికట్టాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి డిమాండ్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు నియోజకవర్గంలో సిలికా, ఇసుక మాఫీయాను అరికట్టాలి సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి డిమాండ్ చేశారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ సమితి సమావేశానికి జిల్లా కార్యదర్శి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ స్థాయి ముఖ్యులతో చర్చించారు. నిత్యం ప్రజలతో మమేకమై స్థానిక సమస్యల పట్ల పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గూడూరు నియోజకవర్గ పరిధిలో విచ్చలవిడిగా సిలికా తవ్వకాలు, అనుమతులు లేకున్నా అక్రమ సిలికా, ఇసుక రవాణా నిత్యకృత్యాలుగా మారాయన్నారు. అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. జగనన్న ఇళ్ల లబ్ధిదారులు ఇసుక లభించక అల్లాడుతుంటే మాఫియాగా మారి ఇసుక, సిలికా మాఫియాగా మారి పక్క రాష్ట్రాలకు తరలించడం అన్యాయమన్నారు. వెంటనే సిలికా, ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. జగనన్న ఇళ్లకు ఐదు లక్షల రూపాయలు కేటాయించాలన్నారు. భూ హక్కుదారులకు ఇబ్బంది లేకుండా సర్వే నిర్వహించాలని కోరారు. గూడూరు పట్టణంలో నిబంధనలకు వ్యతిరేకంగా చేపడుతున్న అండర్ గ్రౌండ్ గ్యాస్ పైప్ లైన్ పనులతో తవ్విన గుంట స్థానంలో నూతన రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ అరాచకాలకు హద్దే లేకుండా పోయిందన్నారు. పాలకులు దళితులు, మైనారిటీలను లక్ష్యంగా దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. పెట్రో, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరల పెంపు, పన్నుల పెంపుతో పేద, మధ్య తరగతి ప్రజలు అల్లాడిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సీహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25వ తేదీన సూళ్లూరుపేటలో నిర్వహించనున్న గూడూరు, సత్యవేడు, సూళ్లూరుపేటల శాఖా కార్యదర్శుల సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని సభ్యులందరూ హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, చిల్లకూరు మండల కార్యదర్శి జీ. రమేష్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య, ఇన్సాఫ్ రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్. జమాలుల్లా, నియోజకవర్గ సమితి సభ్యులు సీతా భాస్కర్, రఘురామయ్య, మస్తానయ్య, యాకోబు, శ్రీనివాసమూర్తి, హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం స్పందన అర్జీలను సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపాలి : జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : జగనన్న కు చెబుదాం స్పందన అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి స్థాయిలో సమస్యలను పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డి.కె.బాలాజీ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని ఆర్.డి.ఓ.లు, తహశీల్దార్లు, సర్వేయర్లు, వి ఆర్ ఓ లతో రీసర్వే, విలేజ్ సర్వేర్ ల డేటా ఎంట్రీ, జగనన్న కు చెబుదాం, మ్యూటేషన్, అసైన్ మెంట్ ల్యాండ్స్ తదితర అంశాలపై వీడియో కన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సంధర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్నకు చెబుదాం స్పందన పై ప్రాధాన్యత ఇస్తున్న అంశం కాబట్టి అర్జీలను సంతృప్తి స్థాయిలోన్ పరిష్కారం చూపాలని తెలిపారు. అందుకు తగిన విధంగా ఎండార్స్మెంట్ చేయాలని తెలిపారు. రీఓపెన్ ఎక్కువగా ఉన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మ్యుటేషన్ సంబంధించిన దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి చూపాలన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో రైతుల భూముల విస్తీర్ణంకు సంబంధించిన విలేజ్ సర్వేల డేటా ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. అసైన్మెంట్ ల్యాండ్స్‌కు సంబందించిన ఫైల్స్, కోర్టు కేసెస్ కు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ కోదండరామి రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, ఏ.డి. సర్వేయర్ జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమరవాణా యదేచ్ఛగా తవ్వకాలు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం: వరదయ్యపాలెంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. అధికార పార్టీకి చెందిన నాయకులే ఇసుక రవాణా చేస్తుం డటం గమనార్హం. మండల పరిధిలోని అరు నానది కర్ణానది లలో ఏర్లు లోయదేచ్ఛగా తవ్వేస్తున్నరు.. దీంతో నీటితో ఉండాల్సిన ఏర్లు రాళ్ళు రెప్పలతో నిండి పోయింది. ఇసుక యదేచ్ఛగా తవ్వకాలలో భుగర్భ జలాలు అడుగంటపోయి సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయి అని రైతులు ఆందోళనకు గురవతున్నారు. అధికారులు స్పందించి ఇసుక తవ్వకాలను అడ్డుకుని నదులను కాపాడాలని వేడుకుంటున్నారు.

దారిని అడ్డగించి కంచే నిర్మాణం

ఓ అధికార పార్టీ నాయకుడు నిర్వాకం... ఆందోళనలో ప్రజలు

విశాలాంధ్ర- వరదయ్యపాలెం : మండలంలోని పాండురులో తరతరాలుగా ప్రజలు రాకపోకలు సాగిస్తున్న దారి కి అడ్డుగా కంచే వేయడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.ఈ మార్గంలోనే పంచాయతీ ద్వారా ప్రజలకు తాగునీరు అందించే మోటారు ఉంది. అంతేకాకుండా 20ఏళ్ల కిందట పంచాయతీ నిధులతో ఈ దారిలో రోడ్డు నిర్మాణం చేపట్టారు ఈ దారి గుండా ప్రజల గ్రామదేవత గంగమ్మ కి ప్రతి ఏటా పొంగళ్ళు పెట్టడం ఆనవాయితీగా ఉంది ఇన్నాళ్లు ప్రజలు దారి గా వినియోగిస్తున్న రోడ్డును అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు కంచే వేయడం విమర్శలకి దారి తీస్తోంది. గత పంచాయతీ ఎన్నికల్లో అధికారపార్టీ తరపున నిలబెట్టిన వ్యక్తి ఓటమి చెంది టీడీపీకి చెందిన వ్యక్తి గెలుపొందారు. తమ అభ్యర్థికి ఓటు వేయలేదని కారణంతో దారికి అడ్డుగా కంచే వేసి కక్ష సాధింపు చర్యలు చేపట్టడం గమనార్హం. ఈ విషయమై అధికారులకి విన్నవించినా పలితం లేకపోయిందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

ధర్మకర్తల మండలి సమావేశం వాయిదా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ పరిపాలన భవనంలో శుక్రవారం నిర్వహించాల్సిన ధర్మకర్తల మండలి సమావేశం వాయిదా పడింది. ముక్కంటి ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు అనారోగ్యం బారిన పడటంతో సమావేశం వాయిదా వేసినట్లు ఆలయ వర్గాలు తెలియచేశాయి. ఈ సమావేశం ఎపుడు నిర్వహిస్తారో తేదీ ఖరారు చేయాల్సి ఉంది.

ముక్కంటి అన్నదానానికి రూ.50వేలు విరాళం

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం నెల్లూరుకు చెందిన ఆర్. వెంకటేశ్వర్లు అనే భక్తుడు రూ.50వేలు విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో సతీష్ మాలిక్, పీఆర్వో నాగభూషణం నాయక్, ఏపీఆర్వో మోహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భారం... ఈ-కంటెంట్

- ఇప్పటికే పిల్లల నెత్తిన బైజూస్ పాఠాలు
- కొత్తగా ఎస్సిఇఆర్టి ఈ-పాఠశాల యాప్
- దీనికితోడు టీచర్లు చెప్పే పాఠ్యాంశాలు
- విద్యార్థులకు మోయలేని బరువు

విశాలాంధ్ర - బాలాయపల్లి : ప్రాథమిక విద్యా రంగంలో వినూత్న సంస్కరణ లకు శ్రీకారం చుట్టామని చెబుతున్న ప్రభుత్వం నేడు విద్యా వ్యవస్థను డిజిటిల్ మయం చేసింది. ఇప్పటికే టీచర్లు పాఠాలు చెబుతూ విద్యార్థుల ను తీర్చిదిద్దుతుండగా అది చాలదన్నట్లు డిజిటల్ విద్యను ప్రవేశపెడుతున్నారు. డిజిటల్ విద్యతో విద్యార్థులకు పరిచయం అవసరమే కానీ అదీ ప్రాథమిక స్థాయిలో వారిపై మోయలేని భారంగా మారకూడదు,అయితే ప్రభుత్వ ఈ-కం టెంట్ విద్య విద్యార్థులకు భారంగా మారనుంది.ఇప్పటికే విద్యార్థులకు బైజూస్ యాప్ పాఠాలను అందు బాటులోకి తెచ్చారు. ఇది చాలదన్నట్లు కొత్తగా రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణా మండలి విద్యార్థులకు ఈ- కంటెంట్ను అందించేందుకు ఈ పాఠశాల అనే యాప్ ని రూపొందిస్తోంది.ఈ - పాఠశాలలో ఏముంటాయంటే. - ఎస్ సి ఇ ఆర్టీ ఈ-పాఠశాల యాప్ ని తయారు చేస్తోంది.2023-24 విద్యాసంవత్సరానికి కల్లా ఇది రెడీ అవుతుంది. ఈ యాప్లో నాలుగో తరగతి నుండి తొమ్మిదో తరగతి వరకు పాఠాలు డిజిటల్ రూపంలో ఉంటాయి. అంతేకాకుండా ప్రశ్నలు, జవాబులు,ఎక్సర్ సైజ్లు కూడా దీంట్లో ఉంటాయి. లాంగ్వేజెస్, నాన్ లాంగేజ్వేష్ రెండు రకాల సబ్జెక్టు లోనూ ఈ కంటెంట్ అందుబా టులో ఉంటుంది. ఈ-కంటెంట్‌ను ఆంధ్రప్రదేశ్ ఈ పాఠశాల, యూ ట్యూబ్ , దీక్షా ప్లాట్ ఫామ్, పీఎం ఈ-విద్యలో అందుబాటులోఉంచుతారు. బైజూస్ సంగతేంటి.... : - ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 4 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు బైజూస్ ద్వారా ఈ-కంటెంట్ ను అందిస్తున్నారు. అయితే కేవలం నాన్ లాంగ్వేజ్ సబ్జెక్టలలో మాత్రమే అందిస్తున్నారు. ఒకవైపు విద్యార్థులు టీచర్లు చెప్పే పాఠాలు వింటూనే, వారిచ్చే హెూం వర్క్ లు చేస్తూనే మళ్లీ బైజూస్ లోనూ పాఠాలు విని అక్కడి ఎక్సర్సైజ్లు కూడా చేయాల్సి వస్తోంది. ఇప్పటికే ఇది విద్యా ర్థులకు భారంగా ఉంది. కొత్తగా. ఎస్ సి.ఇ.ఆర్ టీ రూపొందించిన ఈ కంటెంట్ ను కూడా విద్యార్థులు, చదవాల్సి రావడం ఉంటే అది ఇంకా భారంగా మారనుంది. ఎస్ఐఆర్ లాంగ్వేజ్, నాన్ లాంగ్వేజ్ రెండింటి ఈ కంటెంట్ తయారు చేస్తోంది. ఇప్పటికే బైజుస్కు చెందిన నాన్ లాంగ్వేజ్ కంటెంట్ను విద్యార్థులు ఫాలో అవుతున్నారు. ఇప్పుడు వచ్చే ఏడాది ఈ రెండింట్లో ఏ కంటెంట్ ను ఫాలో అవ్వాలనేది పెద్ద కన్ఫ్యూజన్, అసలు ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు ఇంత పెద్ద ఎత్తున డిజిటిల్ విద్య అవసరం లేదని విద్యా రంగ నిపుణులు. అంటున్నారు. కొంత డిజిటిల్ విద్యను పరిచయం చేసి టీచర్ల ద్వారానే బాగా పాఠాలు చెప్పిస్తే సరిపోతుందని వీరు చెప్తున్నారు. టీచర్ను మించి ఏ డిజిటల్ విద్య కూడా విద్యార్థికి అర్థమయ్యేలా చెప్పలేదనేది నిరూపించబడిన సత్యం. అర్థం కాక తల పట్టుకుంటున్నారు :- ఇప్పటికే బైజుస్ లో వస్తున్న పాఠాలు విద్యార్థులు చూసి అర్థం కాక తల పట్టుకొని అలాగ ఆన్ లైన్ యాప్ లో చూస్తూనే ఉండి పోతున్నారు ప్రత్యక్షంగా ఉపాధ్యాయులు దగ్గరుండి విద్య బోధన చేస్తే ఎంతటి కష్టమైన పదాలు వాక్యాలు పిల్లలకి అర్థమయ్యేలా ఉంటాయి. విద్యార్థికి అర్థం కాకపోతే ఆ ఉపాధ్యాయుడు తిరిగి మరలా చెప్పి చదివించగలుగుతాడు. అదే బైజుస్, ఈ కంటెంట్ లలో విద్యాబోధన చేస్తే ఎవర్ని ప్రశ్నించాలి ఆ ప్రశ్నలకు జవాబులు ఎవరు చెప్తారు వారు చెప్పిన జవాబులు పిల్లలకి అర్థం అవుతాయి అనే సందిగ్ధంలో విద్యార్థులు తల్లిదండ్రులు, పిల్లల భవిష్యత్తుపై ఆలోచనలో పడుతున్నారు.

వైసీపీ నేతనా... మజాకా

- ప్రైవేటు వెంచరులోకి ప్రభుత్వ భూమిలో రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర-తొట్టంబేడు : 'చెప్పేది శ్రీరంగ నీతులు. దూరేది... గుడిసెలు.' ఈ నానుడి శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన ఓ వైసీపీ నేతకు వందశాతం సరిపోతుంది. ఆయన చెప్పే నీతులకు కొదువే లేదు. అయితే చేసేవి అన్నీ అక్రమాలే. ఈయన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి అండ చూసుకుని రెచ్చి పోతున్నారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో వివాదాస్పద భూమి ఎక్కడ ఉన్నా వెంటనే అక్కడకు వెళ్లి అక్రమ మార్గాల్లో ఆక్రమించుకోవడంలో ఈయన దిట్ట. శ్రీకాళహస్తి పట్టణ శివారులోని రాజీవ్ నగర్ లో కూడా ఇలానే చేశాడు. అయినా ఈ వైసీపీ నేతను అడిగే సాహసం అధికారులు చేయడం లేదు. ఈయన తీరుతో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డికి కూడా చెడ్డపేరు వస్తోంది. ఇందుకు సంబంధించి వివరాలు పరిశీలిస్తే... శ్రీకాళహస్తి పట్టణ శివారులోని రాజీవ్ నగర్ లో గిరిజన బాలికక ప్రతిభా కళాశాల వద్ద శ్రీకాళహస్తి-పిచ్చాటూరు ప్రధాన రహదారి పక్కనే సుమారు ఐదు ఎకరాల వివాదాస్పద భూమి ఉంది. సుమారు రెండు దశాబ్దాలుగా వివాదంలో ఉన్న ఈ భూమిని ఇటీవల శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి సమీప బంధువు అయిన ఒకనేత తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు. ఈ భూమిపై హక్కు పత్రాలు కూడా సంపాదించారు. ఇందుకు తొట్టంబేడు రెవిన్యూ అధికారులు బాగా సహకరించారనే ఆరోపణ బలంగా ఉంది. ఈ భూమి విషయంలో అధికారులకు, ప్రజా ప్రతినిధులకు భారీగా ముడుపులు అందాయనే ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఇందులో ఎంత వాస్తవం ఉందో ముక్కంటికే ఎరుక. ఈ వైసీపీ నేత అన్ని సర్దుబాట్లు చేసుకుని ఈ భూమిలో ఇటీవలనే వెంచరు వేశారు. ఇంతవరకు బాగానే ఉంది. అయితే ఈ వెంచరులోకి వెళ్లడానికి ఎంతో విలువైన ప్రభుత్వ భూమి నుంచి సుమారు 200 మీటర్ల పొడవున రోడ్డు నిర్మించారు. శ్రీకాళహస్తి- పిచ్చాటూరు ప్రధాన రహదారి పక్కనే ప్రభుత్వ భూమి నుంచి ప్రైవేటు వెంచరులోకి రోడ్డు నిర్మించినా అధికారులు ఎవరూ అభ్యంతరం చెప్పక పోవడం ఆశ్చర్యం కలిగించే అంశం. పేదవాడు జానెడు ప్రభుత్వ స్థలం ఆక్రమిస్తే అభ్యంతరం చెప్పే రెవిన్యూ అధికారులు ఈ వైసీపీ నేత ఎంతో విలువైన స్థలంలో రోడ్డు నిర్మాణం చేసినా ఎవరూ అభ్యంతరం చెప్పడం లేదు. ఈ విషయమై తొట్టంబేడు తహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డిని వివరణ కోరగా... తాను రెండు రోజులుగా సెలవులో ఉన్నానని... రోడ్డు నిర్మాణ విషయం తన దృష్టికి రాలేదన్నారు. ఇది ప్రభుత్వ స్థలమా... లేక ప్రైవేటు స్థలమా సర్వే చేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

శిథిలమై కూలడానికి సిద్ధంగా తాగునీటి ట్యాంకు.. ప్రజల్లో భయాందోళన

విశాలాంధ్ర-తిరుపతి : వరదయ్యపాలెంమండలంలోని పాండురులో తాగునీటి ట్యాంకు పూర్తిగా శిధిలమైంది. కులడానికి సిద్ధంగా ఉండటంతో ఏ క్షణాన కులుతుందో అని ప్రజలు ఉత్కంఠగా ఆవేదనకు గురవుతున్నారు. దాదాపు ముప్పై ఏళ్ల కిందట ఈ ట్యాంకు ని నిర్మించారు ప్రస్తుతం ఇది పెచ్చులూడి అడపా దడపా సిమెంట్ దిమ్మెలు రాలి పోతున్నాయి. ట్యాంకు పూర్తిగా బీటలు వారి పైకప్పు పెచ్చులు ఊడి కింద పడటంతో క్షణం క్షణం బిక్కు బిక్కుమంటూ ప్రజలు కంటి మీద కునుకు లేకుండా భయపడుతున్నారు ఏదైనా ప్రాణ నష్టం జరగక ముందే ట్యాంకు కు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

మెప్మా అర్బన్ మార్కెట్ ను ప్రారంభించిన నేదురుమల్లి

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరిలోని రాజా స్ట్రీట్ లోని మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మెప్మా అర్బన్ మార్కెట్ ను ప్రారంభించిన.తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి.పాల్గొన్నారు.

ఘనంగా ఎస్టీయూ 77వ సంవత్సర ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర- తిరుపతి : స్థానిక తిరుపతి ,బైరాగి పట్టెడ లో గల ఎస్టియు భవన్ నందు పశ్చిమ రాయలసీమ పూర్వ శాసనమండలి సభ్యులు కత్తి నరసింహారెడ్డి ఎస్టీయూ 77వ సంవత్సర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్టియు పతాకాన్ని ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నవాబుల నిరంకుశ పాలన లో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు స్వాతంత్రం రాక మునుపే ఎస్ టి యు సంఘాన్ని గౌరవ మగ్దూం మొహిదీన్ ఏర్పాటు చేశారన్నారు .ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిత్యం కృషి చేసిన వ్యక్తి మొహిద్దిన్ అన్నారు .అనంతరం ఎస్టీయు పతాకాన్ని ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు ధనుంజయ నాయుడు, మునికృష్ణ నాయుడు, వేణు ,జగన్నాథం, రామాంజనేయులు, రమాదేవి, మధుసూదన్ రాజు, కమ్యూనిస్టు పార్టీ నాయకులు మురళి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణా తరగతులు పరిశీలన

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయం ఆధ్వ ర్యంలో నిర్వహి స్తున్న వేసవి ఉచిత శిక్షణా తరగతు లను శుక్రవారం జిల్లా గ్రంథాలయ ఛైర్ పర్సన్ నైనారు మధుబాల పరిశీలించారు. తరగతుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధుబాల మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో నిర్వ హిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు చక్కగా ఉపయోగించుకుంటు న్నార న్నారు. విద్యార్థులు తమ విలువైన సమయాన్ని గ్రంథా లయాల్లో గడుపుతూ వారి అభ్యున్నతికి సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలని కోరుకున్నారు. విద్యార్థులు సభ్యత్వం తీసుకోని గ్రంథాలయాలకు తరచుగా రావడం అలవర్చు కోవాలని ఆమె సూచించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో గ్రంథాలయ అధికారి ఎ.హరిక్రిష్ణ, ఉపాధ్యాయులు జి.రమ ణయ్య, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్యాక్ లాగ్ ఖాళీలు భర్తీకి ఆహ్వానం

విశాలాంధ్ర - తిరుపతి : మహాత్మ జ్యోతి భా పూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల (ప్రస్తుతం అలిపిరి నుండి జూ పార్క్ రోడ్‌లో కాన్సర్ హాస్పిటల్ ఎదురుగా) లో 6,7,8,9 వ తరగతి(ఇంగ్లీష్ మీడియం)లో ఖాళీలను (బ్యాక్ లాగ్ ఖాళీలు) ప్రవేశ పరీక్షా ద్వార ఎంపిక చేయబడునని ఆ గురుకుల పాఠశాల (బాలికలు) నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఇంగ్లీష్ మీడియం చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోనుటకు జూన్ 07వ తేది నుండి జూన్ 13వ తేదీ వరకు సమయం వున్నట్లు ప్రధానో పాధ్యాయులు యం. గీతాంజలి తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల15వ తేది లోపల మహాత్మ జ్యోతి రావ్ పూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు), ఉదయమాణిక్యం ఏ తిరుపతిలో సమర్పించాలన్నారు. అనంతరం ఈనెల 20వ తేదిన గురుకుల పాఠశాల (బాలికలు), ఉదయమాణిక్యం ఏ తిరుపతి పాటశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించ బడుతుందన్నారు. పూర్తి వివరాలకు ప్రవేశ దరఖాస్తుల కొరకు ప్రస్తుతం చదువుతున్న పాటశాల నుండి స్టడీ సర్టిఫికేట్, కుల ధ్రువీకరణ పత్రం తీసుకురావాలన్నారు. ఇతర సమాచారం కొరకు యం. గీతాంజలి ప్రధానాచార్యులు, మహాత్మ జ్యోతి రావ్ పూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు), ఉదయమాణిక్యం ఏ తిరుపతి, ఫోన్‌నెంబరు 9000783185 సంప్రదించగలరని విజ్ఞప్తి చేశారు.

దక్షిణామూర్తి ఆలయంలో పూజలు నిర్వహించిన మస్తాన్ యాదవ్

విశాలాంధ్ర- వెంకటగిరి : తిరుపతి జిల్లా,వెంకటగిరి టౌన్ 13వ వార్డులో పర్యటించిన వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్ అయ్యప్ప స్వామి గుడి వద్ద 13వ వార్డు స్థానిక పెద్దలు డాక్టర్ మస్తాన్ యాదఘన స్వాగతం పలికిదక్షిణా మూర్తి ఆలయం వద్ద పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించారు .అనంతరం వార్డులో ఉన్న సమస్యలపై స్థానికులుతెలియజేశారు.వారితో పాటు ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానలు, స్నేహితులు పాల్గొన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన

విశాలాంధ్ర - వెంకటగిరి : నేడు వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలో కాశిపేట నందు మెప్మా వారి ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన మరియు విక్రయ కేంద్రం, "మెప్మా అర్బన్ మార్కెట్"ను వెంకటగిరి ప్రథమ పౌరురాలు మునిసిపల్ ఛైర్ పర్సన్ శ్రీమతి నక్కా భానుప్రియ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ నక్కా వెంకటేశ్వరరావు ప్రారంభించారు, ఇందులో భాగంగా భానుప్రియ గారు స్టాల్ నూ పరిశీలించి సభ్యులు చేతి ద్వారా చేసిన ఉత్పత్తులను అన్నింటినీ ఒకే చోట మెప్మా అర్బన్ మార్కెట్ ఏర్పాటు చేసినందుకు గాను అందరినీ ప్రశంసించారు, ఈ కార్యక్రమంలో భాగంగా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి ఏ. రాధమ్మ, వైస్ చైర్మన్ బాలయ్య పార్టీ విప్ పూజారి లక్ష్మీ 1వ వార్డ్ కౌన్సిలర్లు సుబ్బారావు, 5వ వార్డ్ కౌన్సిలర్ నారిశేఖర్, 9వ వార్డ్ కౌన్సిలర్ కళ్యాణి, 12వ వార్డ్ కౌన్సిలర్ గోపాలకృష్ణయ్య, 16వ వార్డ్ కౌన్సిలర్ రాధమ్మ, 19వవార్డ్ కౌన్సిలర్ వహీదా, వైఎస్ఆర్సిపిపార్టీ నాయకులు చింత పండు మురళి, పోలయ్య, కార్యకర్తలు, మరియు మెప్మా అధికారులు టి.జయరాం గారు, సి.ఎం.ఎం భాస్కర్ మరియు సి.ఓలు దుర్గేష్ కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పక్కాగృహాలు నిర్మాణాలు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర -బాలాయపల్లి : పక్కా గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని తహసీల్దార్ శ్రీనివా సులు అనారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో గృహనిర్మాణాశాఖ అధికారులు, రెవిన్యూ అధికారులు తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న లే అవుట్‌లలో నిర్మాణాలు చేపడుతున్న, పక్కా గృహాల పురోగతిని పరిశీలించి లబ్దిదారులు కు అవగాహన కల్పించి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని వి ఆర్ వో లకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెూసింగ్ డిఈ జహీర్ అహ్మద్, ఏఈ వెంకటేశ్వర్లు వర్క్ ఇన్స్పెక్టర్ పెంచలయ్య ఆర్ఐ పూర్ణ, విఆర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

'మండలి' సమావేశం వాయిదా వెనుక...

30వ అంశమే ప్రధాన కారణమా...?



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ధర్మకర్తల మండలి సమావేశం చివరి నిమిషంలో వాయిదా వేయడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. శుక్రవారం మధ్యాహ్నం 12గంటలకు సమావేశం నిర్వహించాల్సి ఉండగా... ఉదయం 10గంటల ప్రాంతంలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులుకు ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు ఫోన్ చేసి తనకు విరేచనాలు అవుతున్నాయని... ముందుగానే ఆరోగ్యం సరిగా లేనందున ఫ్యామిలీ వైద్యుని దగ్గర చికిత్స చేయించుకోవాలని కోరడంతో అందుకు ఆయన సమావేశం వాయిదాకు అంగీకరించారని తెలిసింది. ఈ విరేచనాల వెనుక ఎంత నిజం ఉందో ముక్కంటికే ఎరుక. అయితే ధర్మకర్తల మండలి సమావేశం వాయిదా పడటానికి అజెండాలోని 30వ అంశమే ప్రధాన కారణమని తెలుస్తోంది. ఇందులో హరితాభివృద్ధిలో పని చేసే ఉద్యోగులకు ఆలయంలో విధులు కేటాయించకుండా... ఇకపై వారిని మాతృ స్థానాలకు పంపాలని పొందు పరిచారు. ఈ అంశాన్ని ధర్మకర్తల మండలి ఆమోదిస్తే కొంతమంది హరితాభివృద్ధి సిబ్బంది పెత్తనానికి సంకెళ్లు పడతాయి. హరితాభివృద్ధిలో పని చేసే ఉద్యోగుల్లో కొందరు ఆలయ పరిపాలనలో జోక్యం చేసుకుని పెత్తనం చేస్తున్నారనే విమర్శ బలంగా ఉంది. ఈ ఉద్యోగుల్లో కొందరు తమ మాతృ విభాగంలో విధులు నిర్వర్తించకుండా ఏళ్ల తరబడి ఆలయంలో తిష్ట వేశారు. వీరిలో కొందరు దేవదాయశాఖలోని రెగ్యులర్ ఉద్యోగులపై పెత్తనం చేస్తున్నారు. హరితాభివృద్ధి విభాగంలో పని చేసే కొందరు ఉద్యోగులు ఆలయ పరిపాలన వ్యవహారాల్లో జోక్యం చేసుకుని కీలక అధికారులను కూడా డమ్మీలుగా చేశారనే విమర్శ ఉంది. ప్రజాప్రతినిధులు కూడా ఈ ఉద్యోగులకు మద్దతుగా నిలుస్తుండటంతో వీరి పెత్తనం మరింత పెరిగి పోయింది. ఆలయంలో అంతర్గత బదిలీల్లో కూడా హరితాభివృద్ధి విభాగ ఉద్యోగుల మాటే చెల్లుబాటు అవుతోంది. ఒకేమాటలో చెప్పాలంటే ఆలయంలో వారు చెప్పిందే శాసనంగా మారింది. ఈ కారణంగా ధర్మకర్తల మండలి బాగా ఆలోచించి దీర్ఘ కాలిక ప్రయోజనాల కోసం అజెండాలో హరితా భివృద్ధి ఉద్యోగుల అంశం చేర్చారు. ఈ అంశం చేర్చడాన్ని వారు సహించలేక పోయారు. తమ పలుకుబడి ఉపయోగించి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డిపై ఒత్తిడి చేయించి అజెండా నుంచి ఈ అంశం తొల గించడానికి ప్రయత్నంలో భాగంగానే ధర్మకర్తల మండలి సమావేశం వాయిదా వేయించినట్లు తెలుస్తోంది. దీనికి తోడు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి అందు బాటులో లేకపోవడం కూడా సమా వేశం వాయిదా వేయడానికి మరో కారణమని తెలుస్తోంది. ధర్మకర్తల మండలి సాధారణ సమావేశాలు ప్రతి నెలా నిర్వ హించాల్సి ఉంది. అయితే ఏ కారణంగానో అలా చేయడం లేదు. చివరి ధర్మకర్తల మండలి సమావేశం మహాశివరాత్రి ఉత్సవాలకు మునుపు నిర్వహించారు. ఈ సమావేశం నిర్వహించి నాలుగు మాసాలు దాటింది. అయినా సాకులు చూపుతూ ధర్మకర్తల మండలి సమావేశం వాయిదా వేయడం విమర్శలకు తావిస్తోంది. ఆలయ అధికారులు ఇకనైనా స్పందించి ధర్మకర్తల మండలి సమావేశం ప్రతి నెలా నిర్వహించాల్సి ఉంది.